## క్లుప్తంగా

### మహా అన్నదానం



**వరంగల్ (పర్వతగిరి) :** మండలంలోని కొంకపాక శివారు మూడెత్తులతండాలో శ్రీ షిర్డి సాయిబాబా వారి భగవాన్ శ్రీ సత్యసాయి బాబా మందిరంలో ఆదివారం 17వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు మందిర నిర్మాణ దాత బాదావత్ పడిత్య నాయక్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సాయిబాబా, సత్యసాయి బాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించి అర్చనలు, అభిషేకాలు చేశారు. అనంతరం గ్రామంలో సాయిబాబా పల్లకి సేవ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ మూడు జ్యోతిలకుపతి, ఎంపీటీసీ భాస్కర్, పలు గ్రామాల సర్పంచ్‌లు రమేష్, ఈర్యనాయక్, విజయరవి, ఉపసర్పంచ్ దేవిలాల్, సాయిబాబా భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

### పంటల సర్వే



**ఖానాపురం :** మండల వ్యాప్తంగా అకాల వర్షాలతో వరి, మొక్కజొన్న, మిర్చి, కూరగాయల పంటలు భారీగా నష్టపోయారు. దీంతో మండల పరిధిలోని మంగళవారిపేట, ఖానాపురం, అశోక్‌నగర్, ధర్మరావుపేట, కొత్తూరుతో పాటు పలు గ్రామాల్లో వ్యవసాయ అధికారులు పంటనష్టంపై సర్వే చేపట్టారు. పంటల పొలాల వద్దకు వెళ్లి నష్టం వివరాలను సేకరిస్తున్నారు.

### సర్వేకు సహకరించాలి

**చెన్నారావుపేట :** పంట నష్టం సర్వేకు ప్రజాప్రతినిధులు, రైతులు సహకరించాలని బీఆర్ఎస్ మండల కన్వీనర్, వైస్ ఎంపీపీ కంది కృష్ణారెడ్డి సూచించారు. ఈ మేరకు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల కురిసిన వడగళ్ల వానకు పంటలు నష్టపోయిన రైతులు అధైర్య పడొద్దని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎకరాకు రూ.10 వేల నష్ట పరిహారం అందిస్తుందన్నారు.ప్రజాప్రతినిధులు, అధికారులు పూర్తి స్థాయిలో సహకరించాలని కోరారు.

### క్యాలెండర్ అందజేత



**దుగ్గొండి :** మండలంలోని పోలీస్‌స్టేషన్‌లో త్రైత సిద్ధాంత ప్రబోధ సమితి హిందూ జ్ఞానవేదిక వరంగల్ వారి ఆధ్వర్యంలో ఆదివారం ఎస్సై నవీన్‌కుమార్‌కు, సిబ్బందికి ఉగాది క్యాలెండర్‌ను అందించారు. ఈ కార్యక్రమంలో వేదిక జిల్లా అధ్యక్షుడు ఓంప్రకాష్, విక్రమాచారి, నిర్మల, పద్మ, శిరీష, రోహిణి, శశిరేఖ పాల్గొన్నారు.

### రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

**ఖానాపురం :** రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తికి గాయాలైన సంఘటన మండల కేంద్రంలో శనివారం రాత్రి చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. ఖానాపురం గ్రామానికి చెందిన శ్రీనివాస్ రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్నాడు. ఈ క్రమంలో గూడూరు నుంచి నర్సంపేట వైపు వెళ్తున్న కారు ప్రమాదవశాత్తు ఢీకొట్టింది. దీంతో శ్రీనివాస్ కాలు విరగడంతో స్థానికులు చికిత్స నిమిత్తం నర్సంపేటకు తరలించారు.

### పరామర్శ



**వర్ధన్నపేట :** మండలంలోని ఇల్లంద గ్రామానికి చెందిన నిమ్మనబోయిన ఎల్లమ్మ(60) అనారోగ్యంతో ఆదివారం మృతి చెందింది. కాగా ఎల్లమ్మ మృతదేహాన్ని బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీధర్ సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట నాయకులు రాయపురం కుమారస్వామి, విక్రమ్ తదితరులు ఉన్నారు.

### ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

**వరంగల్ (పర్వతగిరి) :** మండలంలోని శ్రీనగర్‌లో నేడు(సోమవారం) జరిగే బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనాన్ని మండల ప్రజలు విజయవంతం చేయాలని ఎంపీపీ లూనావత్ కమలపంతులు, జెడ్పీ కో ఆప్షన్ సభ్యుడు మహ్మద్ సర్వర్, పార్టీ మండల అధ్యక్షుడు రంగు కుమార్‌గౌడ్ కోరారు. ఈ మేరకు మండలంలోని జమలాపురం, చౌటపల్లి, అనంతారం, గోపనపల్లి, కొంకపాక గ్రామాల్లో ఆదివారం ఆత్మీయ సమ్మేళనంపై చర్చించారు.

# ఉపకాల్వలు మాయం..

- దర్జాగా ఎస్సారెస్పీ కెనాల్ కబ్జా
- సంగెం చెరువులోకి రాని నీరు
- పట్టించుకోని అధికారులు



కబ్జా చేసిన ఉపకాల్వ

**సంగెం :** ఎస్సారెస్పీ ఉప కాల్వలను సైతం ఆనవాళ్లు లేకుండా చేసి కబ్జా చేస్తున్నా పట్టించుకునే నాథుడే లేరని రైతులు ఆందోళన చెస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ లోపం కొందరికి వరంగా మారింది. ఎస్సారెస్పీ ప్రధాన కాల్వ నిర్మాణం తర్వాత సుమారు 25ఏళ్ల క్రితం కుంటపల్లి చెరువులోకి యూటీ ద్వారా కెనాల్ నీరు వచ్చేలా ఏర్పాటు చేశారు. రాయుని గుంటూరుపల్లి నుంచి కుంటపల్లి చెరువు మీదుగా కుంటపల్లి ఊర చెరవులోకి నీరు వచ్చిన తర్వాత సంగెం చెరువులోకి నీరు వెళ్లేందుకు ఎల్–5 ఉప కాల్వను కుంటపల్లి చెరువు నుంచి సంగెం రైతువేదిక, ఎస్సీ కాలనీ, సంగెం చెరువు కొనకట్టువరకు నిర్మించారు. దీనికి అవసరమైన చోట అండర్ టన్నెళ్లు సైతం ఏర్పాటు చేశారు. కొంత వరకు కాల్వలకు సీసీ కూడ చేశారు. అధికారులు పట్టించుకోకపోవడంతో మొదట అక్కడక్కడ కాల్వను పూడ్చి వేసి పక్కనే ఉన్న రైతులు సాగు చేసుకోవడం మొదలు పెట్టారు. ఉప కాల్వ నిర్మాణ సమయంలో భూములు కోల్పోయిన రైతులకు పరిహారం చెల్లించిన తర్వాతనే కాల్వ తవ్వకం చేపట్టారని పలువురు చెబుతున్నారు. ఇటీవల రియల్ భూంతో సంగెం మండల కేంద్రంతో పాటుగా చుట్టుపక్కల గ్రామాల్లో భూముల ధరలకు రెక్కలొచ్చిన్నాయి. దీంతో ఎకరం రూ.60 లక్షల నుంచి కోటి వరకు పలుకుతుండడంతో కొందరు కబ్జా పర్వానికి తెర లేపారు. కొంత మేర కాల్వను పూడ్చివేసి సైడ్ కాల్వ నిర్మించినట్లు ఆరోపణలున్నాయి. ఇప్పటికే పలువురు కెనాల్ పూడ్చివేయగా వారిని వారించేవారు లేకపోవడంతో మిగిలినవారు సైతం కాల్వను పూడ్చివేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కబ్జా పర్వాన్ని అడ్డుకోకపోతే ఇంకొంత కాలం పోతే ఇక్కడ కాల్వ ఉందనే విషయం కూడ మరిచిపోయే ప్రమాదం ఉందని ఉప కాలువ కబ్జాకు గురికాకుండా నియంత్రించి సంగెం చెరువులోకి ఎస్సారెస్పీ నీరు వచ్చేలా చేయాలని పలువురు రైతులు వేడుకుంటున్నారు.

#### కబ్జా విషయం తెలియదు

సంగెం చెరువులోకి నీరు వచ్చే ఎల్–5 ఉప కాల్వ కబ్జాకు గురైన విషయం తెలియదు. పరిశీలించి కాల్వ పూడ్చివేసినట్లు గుర్తిస్తే సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకుని కెనాల్ భూమిని కాపాడుతామన్నారు.

–హమీద్, ఐబీ ఏఈ, సంగెం

## సీసీ రోడ్డు పనులు ప్రారంభం



పనులు ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ, ఎంపీపీ

**సంగెం :** గ్రామాల్లో అంతర్గత రోడ్లన్నీ సీసీ రోడ్లుగా పూర్తి అవుతున్నాయని జెడ్పీటీసీ సుదర్శన్‌రెడ్డి, ఎంపీపీ కళావతి అన్నారు. ఆదివారం మండలంలోని పల్లారుగూడలో ఎన్ఆర్ఈజీఎస్ పథకంలో రూ.20లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కక్కెర్ల కుమారస్వామి, ఎంపీటీసీ గుగులోత్ వీరమ్మ, ఉప సర్పంచ్ కోదూరి రఘు, నాయకులు సదానందం, గోపిసింగ్, రమేష్, ప్రశాంత్, కోటేశం, మొయినోద్దిన్, నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

## అన్ని అంశాల్లో అవగాహన ఉండాలి

ఏసీపీ శ్రీనివాసరావు



ఏసీపీకి పూలబొకే అందజేస్తున్న బాధ్యులు

**వర్ధన్నపేట :** విద్యార్థులకు విద్యతో పాటు అన్ని అంశాల్లో విస్తృత అవగాహన ఉండాలని వర్ధన్నపేట ఏసీపీ శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం వర్ధన్నపేట పట్టణంలోని ఆల్ఫోర్స్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవాన్ని ఇల్లంద శివారు లక్ష్మిగార్డెన్స్‌లో ఏర్పాటు చేయగా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యాసంస్థ అధినేత నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల శ్రేయస్సు కోసం తమ పాఠశాల ముందుంటుందన్నారు.

### నూతన కార్యవర్గం ఎన్నిక



బందారపు శ్రీనివాస్



గులాంబాబు, అధ్యక్షుడు



భిక్షంరెడ్డి, ఉపాధ్యక్షుడు

**ఖానాపురం :** మండల కేంద్రంలో పాకాల రైతు మిత్ర సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గులాంబాబ, ఉపాధ్యక్షుడిగా ఎడ్ల భిక్షంరెడ్డి, డైరెక్టర్లుగా దేవినేని శ్రీను, మండలపు శ్రీను, దేవులపల్లి నర్సింహరావు, పోశెట్టి, వల్లెపు శ్రీనివాస్‌లు ఎన్నికయ్యారు. కార్యక్రమంలో వీరాస్వామి, వాసుదేవరెడ్డి, సత్తిరెడ్డి, వెంకట్‌రెడ్డి, తక్కళ్లపల్లి రమేష్ పాల్గొన్నారు.

ఖానాపురం మండలంలోని రంగాపురంలో శ్రీ హనుమాన్ రైతు పొదుపు, మార్కెటింగ్ సహాయ, సహకార సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బంధారపు శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా మాచర్ల నరేష్, కార్యదర్శిగా గోకనర్సయ్య, కోశాధికారిగా పొద్దుటూరి వాసుదేవ్, ఆర్గనైజర్‌గా మేర్గు రాజు, సహాయ కార్యదర్శిగా కత్తి బాబు, సలహా సంఘం బాధ్యులుగా మాచర్ల కొమ్మాలు, కత్తి కుమారస్వామి, మిరాల సోమయ్య, పులిపెద్ద వీరయ్య ఎన్నికయ్యారు.

## అవయవదానంతో మరొకరికి ప్రాణదానం

**దామెర :** అవయవవానంతో మరొకరికి ప్రణదానం చేయొచ్చని బీజేపీ పరకాల నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ పెసరు విజయ్‌చందర్‌రెడ్డి తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ నిర్వహించిన మన్‌కీబాత్ కార్యక్రమాన్ని మండలంలోని పులుకుర్తిలో టీవీ ద్వారా బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఆదివారం వీక్షించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి విజయ్‌చందర్‌రెడ్డి హాజరై మాట్లాడారు. అవయవదానంపై సమాజంలోని ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు గురిజాల శ్రీరాంరెడ్డి, ఆర్టీఐ జిల్లా కన్వీనర్ ఎదులాపురం శ్రవణ్‌కుమార్, మండల ప్రధాన కార్యదర్శి వేల్పుల రాజ్‌కుమార్, బీజేవైఎం జిల్లా కోశాధికారి సూర చందర్, ఓబీసీ సెల్ మండల అధ్యక్షుడు పెంచాల జగన్, సీనియర్ నాయకుడు పెంచాల రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం



నర్సంపేట రూరల్: సాయం అందిస్తున్న మిత్రులు



చెన్నారావుపేటలో..



రాయపర్తి: సాయం అందిస్తున్న నాయకులు

**నర్సంపేట రూరల్ :** నర్సంపేట పట్టణానికి చెందిన గిరగాని సురేష్ (38) ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. బాధిత కుటుంబాన్ని ఇంటర్మీడియట్ స్నేహితులు పరామర్శించి రూ.20వేల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో స్నేహితులు పతంగి రాజు, నాంపెల్లి శ్రీనివాస్, అవారి కన్నయ్య, మల్యాల వంశీ, పూర్ణచందర్, గిరగాని రాజు, జాటోతు తిరుపతి, నర్సింహా స్వామి, శివ, సురేందర్, వంశీ, తదితరులు పాల్గొన్నారు.

**చెన్నారావుపేటలో..**

**చెన్నారావుపేట :** మండల కేంద్రానికి చెందిన బొజ్జ నర్సయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా నర్సయ్య కుమారుడు బొజ్జ విజయ్‌తో కలిసి చదువుకున్న పదో తరగతి మిత్రులు ఆదివారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం రూ.20,600 నగదు అందించారు. కార్యక్రమంలో మిత్రులు కుండె కుమారస్వామి, బొంత రవీందర్, గుర్రం నరేందర్, మహేందర్, పిట్టల కుమారస్వామి, ననుమాస కర్ణాకర్, నవీన్‌కుమార్, వరంగంటి సంతోష్‌కుమార్, రమేష్, సంకటి రాజేంద్ర ప్రసాద్, భూపాల్, రాజు, తదితరులు ఉన్నారు.

**రాయపర్తిలో..**

**రాయపర్తి :** మండలంలోని వెంకటేశ్వరపల్లి గ్రామానికి చెందిన సుదగాని రమేష్‌గౌడ్ మృతిచెందగా ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా రూ.10వేల సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గాదె రణధీర్, కొనుకటి రవీందర్, సుదగాని నారాయణ, కుమార్, నకిరెడ్డి రాజు, గిరుక రాజేందర్, గూబ శ్రీను, కొనుకటి మహేందర్ పాల్గొన్నారు. అలాగే మండలంలోని గన్నారం గ్రామానికి చెందిన చెట్టి సోమయ్య ఇటీవల మృతిచెందగా సోల్జర్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 25కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు నందనబోయిన సాంబశివ, ప్రభుదేవా, వంశీ, నందనబోయిన ప్రవీణ్, సోమరాజు, సాంబరాజు, బద్రి, మహేష్, శ్రీకాంత్, విక్కీ పాల్గొన్నారు.

### గిర్నిబావిలో డ్రంకెన్ డ్రైవ్



**దుగ్గొండి :** అతిగా మద్యం తాగి వాహనాలను నడిపితే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై నవీన్‌కుమార్ అన్నారు. మండలంలోని గిర్నిబావిలో ఆదివారం సాయంత్రం వాహనాల తనిఖీ చేపట్టారు. హెల్మెట్ లేని వారికి, రిజిస్ట్రేషన్ పత్రాలు సరిగా లేనివారికి జరిమానాలు విధించారు. మద్యం తాగిన వారికి డ్రెంకెన్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించి కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మద్యం తాగి వాహనం నడిపి ప్రమాదాలు కొనితెచ్చుకోవద్దని అన్నారు.

### పెండింగ్ చలాన్లు చెల్లించాలి

**దామెర :** వాహనాలపై పెండింగ్‌లో ఉన్న చలాన్లను వెంటనే చెల్లించాలని ఎస్సై ముత్యం రాజేందర్ కోరారు. మండలంలోని ఓగ్లాపూర్ గ్రామ సమీపంలోని పవర్ గ్రిడ్ వద్ద జాతీయ రహదారిపై ఆదివారం వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా చలాన్లు పెండింగ్‌లో ఉన్న వాహనదారులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. అనంతరం ఎస్సై మాట్లాడారు. వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని సూచించారు. డ్రంకెన్ డ్రైవ్ చేసిన వారికి జైలు శిక్షతోపాటు జరిమానా విధిస్తామని హెచ్చరించారు.

### వాహనాల తనిఖీ

**ఆత్మకూరు :** వాహనదారులు రోడ్డు భద్రత నియమాలను పాటించాలని సీఐ కుమార్ కోరారు. మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై పోలీసులు ఆదివారం వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడారు. ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలని, వాహనాలకు సంబంధించిన అన్ని పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని స్పష్టం చేశారు.

### నేడు మంత్రి ఎర్రబెల్లి రాక

**రాయపర్తి :** నేడు మండలానికి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొననున్నట్లు మంత్రి క్యాంపు కార్యాలయం ఓ ప్రకటనలో తెలిపింది. కొత్తూరులో మన ఊరు -మన బడి, పెర్కవేడులో సబ్‌స్టేషన్ పనులకు శంకుస్థాపన, గ్రామపంచాయతీ కార్యాలయం ప్రారంభోత్సవం, పెర్కవేడు, రాయపర్తి, తిర్మలాయపల్లి, కాట్రపల్లి గ్రామాల్లో కుట్టు శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీలో పాల్గొననున్నట్లు తెలిపారు.

### సన్నాహక సమావేశం



**సంగెం :** మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల 75వ వార్షికోత్సవ వేడుకల సన్నాహక సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన పూర్వ విద్యార్థులు ప్లాటినం జూబ్లీ ఉత్సవాన్ని వైభవంగా నిర్వహించాలని తీర్మానించారు. ఇందుకోసం అడ్‌హక్ కమిటీని ఏర్పాటు చేశారు. సంగెం ప్రభుత్వ పాఠశాల పేరుపై బ్యాంకు ఖాతా తెరిచి విరాళాలు సేకరించి వేడుకలను ఘనంగా నిర్వహిస్తామన్నారు. పూర్వ విద్యార్థులు సుదర్శన్‌రెడ్డి, గుండేటి బాబు, మెట్టుపల్లి మల్లయ్య, చిట్టిమళ్ల రమేష్‌బాబు, ఉమేందర్, వెంకటేశ్వర్లు, శరత్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.

### విగ్రహ ప్రతిష్ఠాపనకు ఆహ్వానం



**నర్సంపేట :** నల్లబెల్లిలో మే 23, 24, 25తేదీల్లో శ్రీరాజరాజేశ్వర ఆలయంలో వేద పండితులచే విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ మేరకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డిని విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమానికి రావాలని ఆలయ కమిటీ బాధ్యులు ఆహ్వానించారు. అనంతరం శోభకృత్ నామ సంవత్సర పంచాంగం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలోతాటిపెల్లి రవీందర్, గందె శ్రీనివాస్‌గుప్తా, గంగిశెట్టి శ్రీనివాస్, మురికి మనోహర్, రాజారాం, నాగెల్లి శ్రీనివాస్, ఉపసర్పంచ్ లతానాగేశ్వర్‌రావు, బొడిగె సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ప్రవాస్‌యోజనను విజయవంతం చేయాలి

మాజీ ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న రేవూరి ప్రకాశ్‌రెడ్డి

**నర్సంపేట :** మహిళా మోర్చా ప్రవాస్ యోజన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు, మాజీ ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి కోరారు. ఈ మేరకు పట్టణంలోని పార్టీ కార్యాలయంలో మహిళా మోర్చా అధ్యక్షురాలు నకిన బోయిన అమల అధ్యక్షతన ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రకాశ్‌రెడ్డి మాట్లాడుతూ మహిళా మోర్చా ప్రవాస్ యోజనలో భాగంగా ఏప్రిల్ 1న కేరళ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు నర్సంపేటకు రానున్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిలువేరు రజనిభారతి, జిల్లా ప్రధాన కార్యదర్శి తక్కళ్లపల్లి ఉమాదేవి, రూరల్ మహిళా అధ్యక్షురాలు నూనె నిరోషా, సీనియర్ నాయకురాలు జూలూరి శైవాలిని, పట్టణ ప్రధాన కార్యదర్శి పుట్ట కవిత, శక్తికేంద్ర ఇన్‌చార్జ్ చింతం విజయరాణి, పోతురాజు ఎల్లమ్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి రేసు శ్రీనివాస్, నియోజకవర్గ కన్వీనర్ వడ్డేపల్లి నర్సింహరాములు, పట్టణ అధ్యక్షుడు బాల్నె జగన్, తదితరులు పాల్గొన్నారు.

**మన్‌కీ బాత్ కార్యక్రమం వీక్షణ**

ప్రధాని నరేంద్రమోదీ ప్రతి నెల చివరి ఆదివారం ప్రజలతో పంచుకునే మనసులో మాట(మన్‌కీ బాత్) కార్యక్రమాన్ని నర్సంపేట పట్టణంలోని 172వ బూత్‌లో రేవూరి ప్రకాశ్‌రెడ్డి, వడ్డేపల్లి నర్సింహరాములు ఆదివారం వీక్షించారు. మన్‌కీ బాత్ కార్యక్రమంలో ప్రధాని మాట్లాడుతూ దేశ ప్రజలు అవయవాలు దానం చేయాలని, మనం చనిపోతు మరొకరికి ప్రాణదానం చేయాలని సూచించారు.

## విద్యతోనే చిన్నారులకు ఉజ్వల భవిష్యత్

మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



శాలువాతో సత్కరిస్తున్న దొంతి మాధవరెడ్డి

**నర్సంపేట :** విద్య ద్వారానే పిల్లలకు ఉజ్వల భవిష్యత్ ఉంటుందని మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. ఈ మేరకు పట్టణంలోని ఇందిరానగర్‌లో కాసుల రవికుమార్ ఏర్పాటు చేసిన లీడ్ చిల్డ్రన్స్ లైబ్రరీని ఆదివారం ఆయన సందర్శించారు. లైబ్రరీ ఏర్పాటు చేసిన రవికుమార్ దంపతులను శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా మాధవరెడ్డి మాట్లాడుతూ పేద, మధ్య తరగతి పిల్లల భవిష్యత్‌ను తీర్చిదిద్దేందుకు అనేక రకాలైన పాఠ్య పుస్తకాలు, పోటీ పరీక్షలతో పాటు పురాణాలు, కథలకు సంబంధించిన పుస్తకాలను ఏర్పాటు చేసి మంచి గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయడం ద్వారా భవిష్యత్ తరాలు బాగుపడతాయని అన్నారు. అనంతరం మాధవరెడ్డి ప్రియ శిష్యుడు కాసుల నరేంద్రచారి గతేడాది మృతి చెందగా వారి ఇంటికి వెళ్లి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్యగౌడ్, మాజీ కౌన్సిలర్ మెరుగు వరలక్ష్మిసాంబయ్య, మైనార్టీ సెల్ నాయకులు ఆయూబ్‌ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

### పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న రైతు సంఘం నాయకులు

**గీసుకొండ :** రైతుల సమస్యలపై ఈ నెల 29న నిర్వహించే తెలంగాణ రైతు సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా సదస్సును విజయవంతం చేయాలని ఆసంఘం జిల్లా నాయకుడు సోమిడి శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం మండలంలోని వంచనగిరిలో సదస్సుకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. నాయకులు కొల్లూరి శ్రీనివాస్, మోకిడి పేరయ్య, రవి, మోహన్‌రావు, నరసయ్య, రాజేశ్వర్ రావు, కుసుంబనరేశ్, భోజరాజు, రాధాకృష్ణ, మోర్తాల నర్సింగరావు పాల్గొన్నారు.

## అభివృద్ధికి సాయం చేయాలి



సమావేశంలో పాల్గొన్న నాయకులు, గ్రామస్తులు

**గీసుకొండ :** గ్రేటర్ వరంగల్ 16వ డివిజన్ ధర్మారంలో హిందూ శ్మశాన వాటిక అభివృద్ధికి ప్రతి కుటుంబం రూ.వెయ్యి చొప్పున సాయం అందించాలని స్థానిక కార్పొరేటర్ సుంకరి మనీషాశివకుమార్ కోరారు. ఆదివారం గ్రామస్తులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కార్పొరేటర్ మాట్లాడుతూ శ్మశాన వాటిక సమస్యలను తీర్చడానికి గ్రామంలోని ప్రతీ ఒక్కరూ సహకరించాలన్నారు. స్థలాన్ని దానం చేసిన వారి పేర్లను శ్మశాన వాటిక వద్ద పెట్టాలని, అభివృద్ధి కోసం ఈ నెల 27నుంచి విరాళాలు సేకరించాలని సమావేశంలో తీర్మానించారు. మార్కెట్ డైరెక్టర్ గోలి రాజయ్య, జెడ్పీ కోఆప్షన్ మాజీ మెంబర్ కొమ్ముల కిషోర్, మాడిశెట్టి రాజయ్య, కొట్టె ముత్తిలింగం, పిట్టల రాజు, బొల్లం రాజయ్య, నాసం మల్లేశం, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## ప్రధాని మోదీ దిష్టిబొమ్మ దహనం



మోదీ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న కాంగ్రెస్ శ్రేణులు

**సంగెం :** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ఎంపీ రాహుల్‌గాంధీపై అనర్హత వేటు వేసినందుకు నిరసనగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రధాని మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఆదివారం మండల కేంద్రంలోని అంబేడ్కర్ సెంటర్‌లో దిష్టిబొమ్మ దహనం చేసి మోదీ సర్కార్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు చొల్లేటి మాదవరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ మెట్టుపల్లి రమేష్, మాడత కేశవులు, ఎంపీటీసీ సంపత్‌రెడ్డి, నాయకులు ఆగపాటి రాజు, రమేష్, ఎల్లయ్య పాల్గొన్నారు.

## తహసీల్దార్‌కు ప్రభుత్వం రక్షణ కల్పించాలి



సమావేశంలో మాట్లాడుతున్న రమేష్‌గౌడ్

**నర్సంపేట :** కొందరు వ్యక్తుల వల్ల నల్లబెల్లి మండల తహసీల్దార్ దూలం మంజులకు ఇబ్బంది ఉన్నందున ప్రభుత్వం రక్షణ కల్పించాలని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల రమేష్‌గౌడ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు పట్టణంలో మోకుదెబ్బ నియోజకవర్గ సమావేశం డివిజన్ అధ్యక్షుడు కందుల శ్రీనివాస్ అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్‌గౌడ్ మాట్లాడుతూ మండల పరిధిలోని బిల్‌నాయక్‌తండాకు చెందిన కొందరు వ్యక్తులు పలుమార్లు నిబంధనలకు విరుద్ధంగా ధరణిలో భూమి రిజిస్ట్రేషన్ చేయాలని కోరారన్నారు. నిబంధనలకు విరుద్ధంగా చేయనని తహసీల్దార్ తెలుపడంతో జీర్ణించుకోలేని సదరు వ్యక్తులు పెట్రోల్ తెచ్చుకొని ఒకసారి, పురుగుల మందు డబ్బాతో బెదిరింపులు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో మోకుదెబ్బ జిల్లా నాయకులు సోల్తి సారయ్యగౌడ్, గంప రాజేశ్వర్, శీరం వీరన్న, ముంజ అశోక్‌గౌడ్, గంగాపురం రమేష్, వేముల సారయ్య, బొడిగె మనోహర్‌గౌడ్, మచ్చిక సదానందం, పుల్లూరి ఎల్లగౌడ్, రాజుకుమార్, కృష్ణగౌడ్, రవి, చంద్రయ్య, శ్రీనివాస్, కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.